

హోతి(కే) శివారులో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీపై అధికారులతో మాట్లాడుతున్న బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

# త్వరలో ఇండ్ల పంపిణీ

- హోతి(కే) శివారులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- 3 వేల మందికి గృహలక్ష్మి అందజేత
- 7న మంత్రి హరీశ్‌రావు పర్యటన
- జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, అక్టోబర్ 1 : పేదల సొంతింటి కల త్వరలోనే నెరవేరబోతున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు రూపాయి ఖర్చు లేకుండా అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇంటిని నిర్మించి, ఇస్తున్నది. ఇందులో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు ఈ నెల 7న జహీరాబాద్ నియో జకవర్గంలో పర్యటించనున్నారు. మంత్రి హరీశ్‌రావు పర్య టన ఏర్పాట్లను రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమన్వయకర్త దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం.శివకుమార్ పరిశీలించారు. జహీరాబాద్ మున్సిపల్‌లోని హోతి(కే) శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఆదివారం పరిశీలించారు. మంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. హోతి(కే) శివారులో 666 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద మిషన్ భగీరథ నీరు, కరెంట్ సరఫరా, సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టరుకు సూచించారు. ఈ నెల 7లోగా సభా వేదికను సిద్ధం చేసి, ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ రావు, ఎం.శివకుమార్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేస్తారన్నారు. బ్లాక్‌ల వారీగా భవనాలకు రంగులు వేయించి, ఇండ్ల పంపిణీకి సిద్ధం చేస్తామని తెలిపారు.

**3వేల మందికి గృహలక్ష్మి పత్రాలు పంపిణీ**

జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్ మండలాల్లోని గృహలక్ష్మి లబ్ధిదారులకు ఆర్థికసాయం పత్రాలను పంపిణీ చేయనున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి ఆర్థికసాయం పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో రూ. 30కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారన్నారు. జహీరాబాద్‌లోని బాగారెడ్డి స్టేడియంలో బహిరంగసభ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు పర్యటనలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు సమన్వయం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోల నరోత్తం, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, హౌసింగ్ కార్పొరేషన్ డీఎం శ్రీనివాస్‌ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రతప్‌కుమార్, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాంట్రాక్టర్ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాములునేత, మోతీరాం, జహంగీర్‌బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, నేతలు సుభాశ్, తంజీం, వెంకటేశం, ఇజ్రాయిల్‌బాబీ, అధికారులు పాల్గొన్నారు.

# నాగ్వార్ రోడ్డుకు మహర్దశ

- నాగ్వార్ ఎక్స్ రోడ్డు - మాటూర్ బీటీ రోడ్డు వరకు రూ. 4.48 కోట్లతో పనులు
- ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రత్యేక కృషితో నిధులు మంజూరు

రాయికోడ్, అక్టోబర్ 1 : మండంలోని నాగ్వార్, ఇటిక్యాపల్లి, ఖామ్‌జమాల్‌పూర్, మాటూర్ గ్రామాల రోడ్లను బీటీరోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రత్యేక కృషితో ప్రభుత్వం రూ. 4.48కోట్ల నిధులను మంజూరు చేసింది. బీటీరోడ్డు నిర్మాణాలతో గ్రామాలకు మహర్దశ పట్టనున్నది. గ్రామాల్లోని మట్టి, మెటల్‌రోడ్లను బీటీరోడ్లుగా మార్చడానికి నిధులు మంజూరు చేస్తున్నది. నాగ్వార్ ఎక్స్ రోడ్డు నుంచి మాటూర్ వరకు 9.10 కిలోమీటర్ల వరకు బీటీరోడ్డు పనులు కొన్నసాగుతున్నాయి.

**మెరుగైన రవాణా సౌకర్యం**



సీఎం కేసీఆర్ ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తు న్నది. రోడ్డు నిర్మాణాలకు అధికంగా నిధులు మంజూరు చేశాం. రాయికోడ్ మండలంలోని సింగితం – మొరట్గా, నాగ్వార్ –మాటూర్, నల్లంపల్లి – పీపడ్‌పల్లి , రాయిపల్లి బ్రిడ్జి – మహిబాత్‌పూర్ వరకు రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. నాగ్వార్ రోడ్డు రెండు, మూడు మండలాలను కలుపుతున్నది.

**- చంటి క్రాంతికిరణ్, అందోలు ఎమ్మెల్యే**



ముమ్మరంగా కొనసాగుతున్న నాగ్వార్ బీటీరోడ్డు పనులు


# అల్లరి

ALLARI

**చెప్పుకోండి**

1. మహాత్మా గాంధీ ఎక్కడ జన్మించారు?
2. వార్ధా ఆశ్రమం ఎక్కడ ఉన్నది?
3. గాంధీజీని తొలిసారిగా 'మహాత్మా' అని పిలిచింది ఎవరు?

**రంగువేయండి**



చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

**వింగ్ ట్విస్టర్**



You know New York, you need New York, you know you need unique New York

## నిజాయతీ

**కథ**

**గాంధీజీ బడిలో** చదువుకుంటున్న రోజులవి. వాళ్ల బడికి ఒకరోజు స్కూళ్ల ఇన్‌స్పెక్టర్ తనిఖీ కోసం వచ్చాడు. ఆయన ఐదు ఆంగ్ల పదాలను చెప్పి, పిల్లలందరినీ చూడకుండా రాయమన్నాడు. గాంధీజీ తరగతిలో పిల్లలంతా.. ఆ ఐదు పదాలను తప్పులు లేకుండా రాశారు. అయితే, గాంధీజీకి వాటిలో ఒక పదానికి స్పెల్లింగ్ గుర్తురాలేదు. దాంతో ఆయన కొంచెం గాబరాపడ్డాడు. గాంధీజీ కంగారు గమనించిన ప్రధానోపాధ్యాయుడు.. 'పక్కనున్న పిల్లవాడి పలక మీద చూసి రాసుకో!' అంటూ గాంధీకి సైగ చేశాడు. అయితే, గాంధీజీ దానిని పట్టించుకోలేదు. చివరిగా ఇన్‌స్పెక్టర్ అందరి పలకలనూ తనిఖీ చేశాడు. అందరు పిల్లలు ఐదు పదాలు సరిగా రాస్తే.. గాంధీజీ మాత్రం నాలుగు పదాలే తప్పులు లేకుండా రాయగలిగాడు. దాంతో ఆ ఇన్‌స్పెక్టర్ కొంచెం అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆయన వెళ్లిపోయాక.. ప్రధానోపాధ్యాయుడు గాంధీజీని దగ్గరికి పిలిచాడు. ''క్లాసులో అందరికీ అన్ని పదాలకు స్పెల్లింగ్ రాదు. ఒకరికి తెలియని పదాన్ని, ఇంకొకరి పలక మీద చూసి రాశారు. నీకు కూడా నీ పక్కనున్న పిల్లవాడి పలక మీద చూసి రాయమని చెప్పానుగా! అది కూడా చేయలేక పోయావా!?'' అంటూ కోపగించుకున్నాడు. దీంతో తరగతిలో మిగిలిన పిల్లలంతా గొల్లున నవ్వారు. బడి అయిపోగానే గాంధీజీ ఇంటికి వెళ్లాడు. తనను ప్రధానోపాధ్యాయుడు మందలించినందుకు ఆయనకేమీ బాధ లేదు. కానీ, పక్కనున్న పిల్లవాడి పలకను చూసి రాయమని చెప్పడమే ఆయనకు ఎక్కువ బాధ కలిగించింది. తానేమీ తప్పు చేయలేదనీ, తాను నిజాయతీగా చేసిన పనే సర… సంతోషించ…




**ఆ పదమేంటి?**



P C K
C E O A

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

**పెద్దల మాట**



నవ్వడం, నవ్వించడం అలవాటైతే.. జీవితంలోని ఒడుదొడుకులు నిన్నేమీ చెయ్యలేవు.
**- మహాత్మా గాంధీ**

**లిటిల్ హ్యాండ్స్**





కె. అతిరథ్ రెడ్డి
5వ తరగతి.

**తేడాలు కనిపెట్టండి**



ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

**పదసృష్టి**

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Examination**

Ex : Nation

జవాబులు : చెప్పుకోండి : 1. పోర్‌బందర్ (గుజరాత్), 2. మహారాష్ట్ర, 3. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ పదమేంటి? PEACOCK

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com